## కన్నుల పండువగా ముగ్గురు బ్రదర్స్

# సిల్వర్ జూబ్లీ

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్‌సీఎం బిషప్ ఉడుముల బాల

**చింతకాని, కెరటం న్యూస్**

తమ జీవితాలను దేవుడు (యేసుక్రీస్తు) సేవకు అంకితం చేసుకుని విజయవంతంగా 25ఏండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముగ్గురు సీఎస్‌టీ బ్రదర్స్ రెవరెండ్ బ్రదర్ కున్నంపల్లి స్టీఫెన్, రెవరెండ్ బ్రదర్ కచ్చాపిల్లి మార్టిన్, రెవరెండ్ బ్రదర్ కల్లారాకువంకల్ జోష్ ల సిల్వర్ జూబ్లీ వేడుకలు శుక్రవారం స్థానిక రామకృష్ణాపురం సెయింట్ థెరిసా స్కూల్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఖమ్మం మేత్రాసన(డయాసిస్) ఆర్‌సీఎం బిషప్ ఉడుముల బాల ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ వేడుక ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న ముగ్గురు బ్రదర్స్ గురించి బిషప్ ఉడుముల బాల మాట్లాడుతూ దేవుని సేవలకు తమ జీవితాలను అంకితం చేసుకుని వారి జీవితాల్లో అన్నింటినీ తగ్గించుకుని దేవుని సేవలో కొనసాగడం గొప్పవిషయమన్నారు. బ్రదర్స్ జీవితం అంటే ఇటు గృహస్త జీవితానికి, మరో పక్క చర్చి ఫాదర్స్‌గా దేవుని సేవలో ఉన్న మధ్యస్తంగా ఉంటుందన్నారు. అందరికన్నా ఎక్కువ బాధ్యతలు వీరిపై ఉంటాయన్నారు. దేవుని సేవలో ఉంటూ మానవాళికి, దేవునికి మధ్య వారధిలా ఉంటారని అన్నారు. రానున్న మరో 25ఏండ్ల వరకూ ఇదే సేవలో కొనసాగుతూ దేవుని ప్రేమను పంచేలా ముందుకు సాగాలని బిషప్ ఉడుముల బాల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ చర్చిలకు చెందిన ఆర్‌సీఎం రెంవరెండ్ ఫాదర్లు, కన్యాస్త్రీలు, సీఎస్‌టీ సుపీరియర్ జనరల్ రెవరెండ్ బ్రదర్ వర్గీస్,




ప్రొవెన్షియల్ సుపీరియర్ బ్రదర్ జోయి, వైస్ ప్రొవెన్షియల్ రెవరెండ్ బ్రదర్ సావియో, కౌన్సిలర్ రెవరెండ్ బ్రదర్స్ జార్జ్, సజి, జోని, సార్జన్, ఓమ్నిక్, సెయింట్ థెరిస్సా బ్రదర్ సంతోష్ అయిండ్ల, రెవరెండ్ ఫాదర్లు సంపత్‌కుమార్, ఓసీడీ ప్రొవెన్షియల్ రెవరెండ్ ఫాదర్ జయరాజు, హెచ్‌జీఎన్ ప్రొవెన్షియల్ రెవరెండ్ ఫాదర్ రిక్స్, తదితర గురువులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ కలిసి ప్రేమ విందును ఏర్పాటుచేశారు.














